సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను సత్కరించి జ్ఞాపిక అందజేస్తున్న గణేశ్ ఆలయ చైర్మన్ సత్యనారాయణ

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు భరత్‌కుమార్, అరుణ్‌జ్యోతి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు

మీ ప్రేమాభిమానాలు ఎన్నటికీ మరువను

● సనత్‌నగర్ నియోజకవర్గం ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ భరోసా

బేగంపేట్/బన్సీలాల్‌పేట్, డిసెంబర్ 6: సనత్‌నగర్ నియోజకవర్గ ప్రజలు తనపై చూపుతున్న ప్రేమాభిమానాలను ఎన్నటికీ మరువలేనని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. భారీ మెజార్టీతో మూడవసారి ఎమ్మెల్యేగా గెలిచిన తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను నియోజకవర్గంలోని వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సనత్‌నగర్ సెవన్ టెంపుల్, సికింద్రాబాద్ గణేశ్ దేవాలయం, పీజీ రోడ్డులోని హనుమాన్ దేవాలయానికి చెందిన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ పండితులు శ్రీనివాస్‌యాదవ్‌కు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని

ఎమ్మెల్యే తలసానికి పూలబొకేతో శుభాకాంక్షలు తెలుపుతున్న జలమండలి అధికారులు

ఎమ్మెల్యే తలసానికి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు అబ్బాస్, రంజిత్, అనిల్, సురేశ్

శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ.. తనను భారీ మెజార్టీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు, వివిధ వర్గాల వారికి రుణపడి ఉంటానన్నారు. జలమండలి సీజీఎం ప్రభు, జీఎం హరిశంకర్, డీజీఎం శశాంక్‌తో పాటు మేనేజర్లు, అలాగే జీహెచ్ఎంసీ ఈఈ సుదర్శన్‌తో పాటు ఏఈలు తలసానికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జనరల్ బజార్‌కు చెందిన బెంగాలీ గోల్డ్‌స్మిత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రహమత్ అలీ, హబీబ్ హల్దార్, జాకీర్ హుస్సేన్, జోసిమ్ మోలిక్ ఎమ్మెల్యే తలసానికి శుభాకాంక్షలు తెలిపారు.

అంబేద్కర్ ప్రపంచ దేశాలకు దిక్సూచి

● అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన సేవలు కొనియాడిన ప్రజాప్రతినిధులు

● అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని పిలుపు

బంజారాహిల్స్/బేగంపేట్/ఖైరతాబాద్/అమీర్‌పేట్/హిమాయత్‌నగర్/బన్సీలాల్‌పేట్, డిసెంబర్ 6: ప్రపంచ దేశాలు అంబేద్కర్‌ను ఒక దిక్సూచిగా చూస్తున్నాయని, మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన సేవలు భవిష్యత్ తరాలకు ఆదర్శనీయమని కార్పొరేటర్లు మన్నె కవితారెడ్డి, వెంకటేశ్ కొనియాడారు. బుధవారం భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఖైరతాబాద్ నియోజకవర్గంలో వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, సంఘాల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. బంజారాహిల్స్ రోడ్ నం1లోని జీవీకే చౌరస్తావద్ద డా.అంబేద్కర్ విగ్రహానికి వెంకటేశ్వరకాలనీ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి, నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నేత మన్నె గోవర్ధన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ భారతీనాయక్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రాములు చౌహాన్ నివాళులర్పించారు. ఫిలింనగర్‌లో జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్, బీఆర్ఎస్ నాయకులు మామిడి నర్సింగరావు అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

☛ ఖైరతాబాద్ ఆర్టీఏ ప్రధాన కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ పాండురంగనాయక్ పూలమాల వేసి ఆయన నివాళులర్పించారు. ఆర్టీఓ రామంచంద్రనాయక్, ఎంవీఐ శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

☛ బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం రాంగోపాల్‌పేట్, బేగంపేట్ డివిజన్‌ల్లో అంబేద్కర్ విగ్రహాలకు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బేగంపేట్‌లోని డివిజన్‌లోని ఓల్డ్ పాటిగడ్డలోని అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రాం విగ్రహాలకు బేగంపేట్ కార్పొరేటర్ మహేశ్వరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతోపాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు శేఖర్ ముదిరాజ్, మహ్మద్ అఖిల్ హమ్మద్, శ్రీనివాస్‌గౌడ్, తాళ్ల రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే

జీవీకే చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ కవితారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి

ఫిలింనగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్

బేగంపేట్‌లోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన బేగంపేట్ కార్పొరేటర్ మహేశ్వరి

ఖైరతాబాద్ రైల్వే గేటు వద్ద అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు మహేశ్‌యాదవ్, తాండ్ర మేఘన తదితరులు

రాంగోపాల్‌పేట్ డివిజన్ రాణిగంజ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళు లర్పించారు. అంబేద్కర్ నగర్ చౌరస్తా సమీపంలోని విగ్రహానికి మాజీ కార్పొరేటర్ అరుణగౌడ్‌తో పాటు డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

☛ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సోమాజిగూడ డివిజన్‌లోని బీఎస్‌మక్తాలోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మి, నాయకులు రజినీ, గయాజుద్దీన్‌తో కలిసి ఆయన పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

☛ కుల రహిత సమాజ నిర్మాణంకోసం జీవితాంతం పోరాడిన నాయకుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వలిగొండ శ్రీనివాస్ కోరారు. బుధవారం లిబర్టీలోని అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతినిధులు ఎం.వేణు, రాజలింగం పాల్గొన్నారు.

☛ హిమాయత్‌నగర్ వై జంక్షన్‌లోని అంబేద్కర్ విగ్రహానికి బుధవారం బీఆర్ఎస్ పార్టీ హిమాయత్‌నగర్ డివిజన్ మహిళా విభాగం అధ్యక్షురాలు మాధవి, ఉపాధ్యక్షుడు పి.కృష్ణయాదవ్, నాయకుడు రాఘవేందర్ పూలమాలలు వేసి నివాళ్లుర్పించారు.

☛ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం బోయిగూడ ఐడీహెచ్ కాలనీలోని అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ జంట విగ్రహాలకు బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఎల్.వెంకటేశన్ రాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐడీహెచ్ కాలనీ అధ్యక్షుడు ఎ.శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. చాచానెహ్రూనగర్‌లోని ఎస్సీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు డి.సుదర్శన్‌బాబు, న్యూబోయిగూడ, పద్మారావునగర్‌లో మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి, పీసీసీ కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కమనీయం.. సీతారాముల కల్యాణం

బంజారాహిల్స్ రోడ్ నం14లోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం శ్రీ సీతారాముల కల్యాణం కమనీయంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు తరలివచ్చారు. – బంజారాహిల్స్, డిసెంబర్ 6

హిమాయత్‌నగర్‌లోని మఖ్దుం భవన్‌లో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును సత్కారం చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

ఎమ్మెల్యే సాంబశివరావుకు సత్కారం

హిమాయత్‌నగర్, డిసెంబర్6: కొత్తగూడెం నియోజకవర్గం నుంచి సీపీఐ పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందిన కూనంనేని సాంబశివరావును బుధవారం హిమాయత్‌నగర్‌లోని మఖ్దుం భవన్‌లో ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు శాలువాతో ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ.యూసుఫ్, ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్, ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మా, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, నాయకులు పాల్గొన్నారు.

మంత్రివర్గంలో ముదిరాజ్‌కు చోటు కల్పించాలి

హిమాయత్‌నగర్, డిసెంబర్4: తెలంగాణలో కొత్తగా కొలువుదీరనున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో మక్తల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందిన వాకిటి శ్రీహరి ముదిరాజ్‌కు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని 'తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ' రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ కోరారు. బుధవారం నారాయణగూడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో జనాభాలో యాభై లక్షలకుపైగా ఉన్న ముదిరాజులను గౌరవించి మంత్రివర్గంలో అవకాశం ఇవ్వాలన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు

బంజారాహిల్స్, డిసెంబర్ 6: శ్రీనగర్ కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు బుధవారం నిర్వహించారు. సెప్టెంబర్ 12 నుంచి డిసెంబర్ 5 తేదీ వరకు వచ్చిన హుండీ ఆదాయాన్ని దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ మోహన్‌రెడ్డి, ఆలయ ఈవో లావణ్య సమక్షంలో లెక్కించారు. రూ.7,11,153 ఆదాయం హుండీ ద్వారా వచ్చినట్లు ఆలయ ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యుడు నవీన్‌కుమార్ పటేల్‌తో పాటు భక్తులు పాల్గొన్నారు.

మంత్రివర్గంలో బీసీలకు ప్రాధాన్యతనివ్వాలి

ఖైరతాబాద్, డిసెంబర్ 6: తెలంగాణలో నూతనంగా కొలువుదీరనున్న కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రివర్గంలో బీసీలకు ప్రాధాన్యతనివ్వాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాచకొండ సత్యనారాయణరావు ఓ ప్రకటనలో కోరారు. ఈ విషయంపై త్వరలోనే ఏఐసీసీ అధినేత్రి సోనియాగాంధీ, జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు లేఖ రాయనున్నట్లు తెలిపారు.

గృహిణి ఆత్మహత్య

ఖైరతాబాద్, డిసెంబర్ 6: గృహిణి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు కథనం ప్రకారం... ఆనంద్‌కాలనీకి చెందిన దివ్య (38) ఏడేండ్ల నుంచి భర్తకు దూరంగా ఉంటూ ప్రైవేట్ టీచర్‌గా పనిచేస్తూ కొడుకు (18), కూతురు (13)ను పోషించుకుంటున్నది. ఆర్నెళ్ల క్రితం కొడుకుకు 18 ఏండ్లు నిండడంతో తండ్రి వద్దకు వెళ్లిపోయాడు. కాగా, బుధవారం దివ్య ఆత్మహత్యకు పాల్పడింది. ఇంటి వచ్చిన కుమార్తె తలుపులు కొట్టగా ఎంతకూ స్పందించకపోవడంతో బంధువులను పిలిచింది. తలుపులు పగులగొట్టి చూడగా, ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. హుటాహుటిన గాంధీ దవాఖానకు తరలించగా, అప్పటికే ఆమె మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. కుమార్తె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.